# రజ్జుసర్పభ్రాంతి

## 1

సచ్చిదానంద శాస్త్రి యింటిపేరు మారిపోయింది ఋషి గోత్రం మారదు మతం మారినా, ఆచారం మారినా స్వభావం అజీషని అంటి పెట్టుకుని వుంటుంది అలా అన్న మాట సృష్టికి ప్రతిసృష్టి చేయగలవాడు కంటబడగానే వీడు కౌశగసలాగా వున్నాడే అంటారు.

శాస్త్రి పన్నెండోయేట హైస్కూల్ ఫస్ట్‌వచ్చి ఉపకార వేతనం తెచ్చుకున్నాడు అలా యెలా అంటారేమో రెండుసార్లు డబుల్ ప్రమోషనొచ్చింది పదిహేనోయేట కాలేజీవదిలాడు పంథొమ్మిదో యేట ఆచార్య బిరుదుపట్టా కోసం మొదలుపెట్టాడు అలాసాధ్యమా అంటారేమో ఆనర్స్ ఫస్లొస్తే యెమ్మే ఒక యేడే అటెండయేది యెణ్ణర్ధానికి రిసెర్చి పూర్తిఅయి థీసిస్ పెట్టాడు ఆర్నెల్లల్లో బిరుదు, వరుగెత్తుకొచ్చింది సరిగ్గా మేజరయే నాటికి ఆచార్యుడైనాడు. ఉద్యోగం అదే ఆహ్వానించింది. తీరా దూరితే అదివూబిలాగా తోచింది వూపిరాడని పని యెన్నో నవాళ్లు ఉక్కిరిబిక్కిరై వదిలేశాడు మరో మరో రెండువుద్యోగ ధర్మాలు ఆచరించి, దేనికైనాధనార్జనే ప్రయారిటీ యివ్వాలి అదిచాలకపోతే సైడుబిజినెస్సు రన్‌చేయాలి మళ్లా ఫీడమ్ సంపాయించాడు శాస్త్రి కలియుగం నాలుగోపాదం నడుస్తున్నదేమో ననిపించింది,

సచ్చిదానందం తాతగారిపేరు బ్రహ్మానందం ఆయనకు తనకు ఉపచారం చేస్తున్న మనమడిని చూస్తేజాలేసింది.

శాస్త్రీ! ప్రస్తుతం పురుషలక్షణమైన ఉద్యోగం లేదు గదా గుళ్లోమంటపంలో కూచుని పురాణం చెప్పు అది దేవునికొలువు. భక్తీ ముక్తీ రక్తీ కలిసివస్తాయి లోగడచేసిన ఉద్యోగాల్లో లాగా యిక్కడ కరప్షన్ వుండదు ఆదాయముంటుంది ఇన్కం టాక్సుండదు నీది సెకండ్ లాంగ్వేజి సాంస్క్రిట్ గదూ టెక్స్టు ముందుంచుకుని వ్యాసపీఠం ముందు చిరుచాపమీద కూచుని చదువుతూ అంతరార్థం చెప్తూ శ్రోతలను రంజింపచేయుటమే గుడికట్టించి మేనేజ్ చేసే సుంకరకొండయ్య దేవుడు చేసినమేలు వల్ల సెకండ్‌స్టోరీ లేవదీసి అద్దెకిచ్చి డౌన్‌స్టేర్సులో, కడుపులో చల్ల కదలకుండా వున్నాడు సుమీ ఇపుడు స్కూటర్ మీద వాని దృష్టి పడింది అదిదేవుని చల్లని చూపే.

నేను లేవలేకపోతున్నా అంతసేపు నేలమీద కూచోలేకపోతున్నా ఎముకలస్పెషలిస్టు చెప్పాడు, వెన్నుపూసలు. చివరి నడ్డి వద్దపూసలు అరిగిపోయాయిట తలవంచి చదవలేను మరి టూమచ్ ఆయుర్దాయమిచ్చాడు దేవుడు తొంభై యెనిమిదేళ్లెందుకు శాస్త్రీ? వింతలు చూడరునేమో కమిటీవారేమో శయనించే పురాణపఠనం చేయండి శయ్యయేర్పాటు చేస్తామన్నారు హారతి పళ్లెంతోసహ యింటి వద్దదింపుతామన్నారు మరడు యింకా అందలేదుట అంతబాగా పురాణపఠనంరాదుట పోనీ మీరే చూడండి మరోపాఠకుడిని అన్నారు. నువెళ్ళి పురాణం చెప్పు అని తలనిమిరాడు.

పురాణం శాస్త్రుల్లంటారేమో తాతయ్యా! వటచేస్తే వంట బ్రాహ్మడంటారు చూడూ అలాగా నా సహాధ్యాయి యింటి పేరు

మారి బరెగొడ్లజాస్ అని పిలువబువబడుతున్నాడు, పాల వ్యాపారం నేర్చి, అప్పుల్లేకుండా జీవిస్తున్నాడు నాక్లాస్‌మేట్

నేనూ అదే అంటున్నా ధనమూల మిదంజగత్ ఇంటిపేరు అన్నం పెడుతుందా ఆర్జనే యింటిపేరు. నాకు ప్రొసీజర్‌రాదు తాతయ్య.

నేనెందుకురా బతికున్నది రిహార్సలు వేయిస్తా నేటి నించే అని బోసినవ్వు నవ్వాడు బ్రహ్మానందంగారు,

మూడురోజుల్లో కారు డ్రైవింగ్ నేర్చుకున్నట్టు సచ్చిదానందశాస్త్రి. ఆహార్యము అభినయము ముద్రలూ చతురోక్తులూ గంభీరతా, బెణుకులు స్వాధీనం చేసుకున్నాడు, తాతాగార్ని వీల్‌చెయిర్లో కూచోబెట్టి గుడి ఆవరణలోకి రథంనెట్టు కెళ్ళినట్టు తీసికెళ్ళి మంటపంలో ఆపాడు మంగళ శాసనం, మధ్యాన్న సేవా పురాణవఠనం అరంగేంట్రంలాగా జరిగింది. శ్రోతలు సంతోషించి శ్రీరామపట్టాభిషేక పఠం పఌందున్న పళ్లెంలో చిల్లరనాణెలు జారవిడుస్తూ గలగలలాండించి తమ సంతృప్తిని వెల్లడించారు. కొంతమంది అరిటికాయలు దోసపళ్లు సంచీతో సహాపుంచితే మరొకామె తమలపాకులు వండ్లు వక్కలు ఉంచింది ఒక వృద్ధుడు చిన్న పైజు నేతి జాడీవుంచాడు.

మరునాడు కార్యక్రమానికి హౌస్‌ఫుల్ అన్నట్లు మంటపం నిండిపోయింది శాస్త్రిమంచి రూపసి యవ్వనం వన్నె పెట్టింది మెట్ల మీదగూడా కూచుని పురాణశ్రవణం చేశారు.

శాస్త్రి ఫే ండు పేరు సదానందం యే బాధ ఆ వ్యధలూ యెరగనట్టు యెప్పుడూ నవ్వుముఖమే పురాణ శ్రవణానికి వచ్చాడు

ఓరోజు అందరూ వెళ్లేదాకావుండి శానూదక్షిణవేసి దణ్ణంపెట్టి వెళ్ళబోయాడు.

ఉండు మిత్రమా నేనూ వస్తున్నా అన్నాడు సచ్చిదానందం వ్యాసపీఠం మూసి సంచీలో పెట్టిబయలు దేరాడు.

## 2

అంత ఆనందమిస్తున్న దేమిటి మిత్రమా? చతుర్ముఖపారాయణ చేస్తావా. గాంబ్లింగ? పేకాటా? డాన్సింగ్ గలా? అన్నాడు పక్కనే నడుస్తూ.

అవేవీ కాదు శాస్త్రీ! నేను స్కాలర్‌షిప్‌మీద విదేశం వెళ్ళి వచ్చినప్పుడు, అక్కడొకగురు హిప్నాటిజమ్ నేర్పాడు. ఆయనకు దానిలో డాక్టరేటున్నది డాలర్లుగాదు తీసుకున్నది ఆంధ్రా భోజనం గోంగూరపచ్చడి ఆవకాయ అల్లంపచ్చడి వెల్లుల్లిచారూ ఇంగువవేసినూరిన చింతకాయపచ్చడి, నిమ్మవూరగాయ చాలా బాగా యెంజాయ్‌చేశాడు మనపాకకళ నేర్పమన్నాడు. ఇచ్చిపుచ్చుకున్నామన్నమాట హిప్నో థెరపి అని ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నా సత్ఫలితాలిస్తు, ఆదాయమిస్తు ఆనందమిస్తున్నది.

నాక్కూడా నేర్పుతావా? అన్నాడుత్సాహంగా,

చూడాలి నీకు వస్తుందోరాదో! నీగోచారం గ్రహబలం చూడాలి అందరికీరాదని చెప్పాడు గురువు.

మెస్మరిజం నేర్చుకోలేదూ?

అది నేర్చాగానీ, అడిగారడీలాగా త్వరగా విచ్చిపోతుం దని గమనించా నీస్పేర్ టైమ్‌లో రా, ట్రై చేద్దాం.

ఆవిధంగా పురాణం శాస్త్రికి అవిద్యగూడా అచ్చింది. పురాణపరనానికి జోడించి శ్రోతలను రంజింపచేశాడు నాగా పెట్టడు టాపిక్ మార్చమన్న దేనిమీద కావాలి అని అడిగి ప్రిపేరై దాని మీదే పురాణం వినిపిస్తాడు.

ఆర్నెల్లయేప్పటికి పురాణంశాస్త్రికి భక్తులేర్పడ్డారు.

ఒక్కోసారి డిప్రెస్ అవుతాడు. నేను చదివిన చదువేమిటి? చేస్తున్న పనేమిటి? ప్రజలను మోసగిస్తున్నానా?

తాతాగార్ని చూడటానికి వెళ్ళి తనవ్యధ బైట పెట్టాడు.

చూడు తాతయ్యా! మనయింటి పేరు మారిపోయింది. పురాణం వారని చెప్పకుంటున్నారు నేనన్నంతా అయింది.

మనకి మొదట్లో యింటి పెర్లు లేవురా శాస్త్రీ! గోత్రము ఋషి అడిగేవారు నాసహాధ్యాయి ఒకడు యింటిపేరు వాడి ప్రవరంతా చెప్పే ప్రతిభసంపాయించాడు గోత్రాలు యింటిపేర్లని, చిన్న సైజు నిఘంటువు తయారుచేయి ఇద్దరం కలిసి ప్రచురిద్దాము అనిహాస్యమాడితే, వాడు పంతానికి నిజంగానే చెప్పిన ది తయారుచేశాడు. ఇద్దరంకలిసి ప్రచురించాం వేసుకకి అమ్మ జూపితే వేడివేడిగా అమ్ముడు పోయి, గ్రంథాలయంలోకి గూడా నడిచాయి రెండవముద్రణ కొచ్చింది.

రుద్రమదేవి హయాంలో తగినంత సైన్యం లేక, ఆరువేల మంది బ్రాహ్మలను పోగుచేసి తెచ్చి యుద్ధవిద్య తర్ఫీదిచ్చి, ఆయుధం పట్టటం నేర్పించారు వారే ఆరువేలనియోగులైనారు నియోగింప బడ్డారుగనక నియోగులు అని పేరొచ్చింది అది పరశాఖలేదు అంటావకటే! అలాగే యింటి పేర్లూ అతుక్కున్నాయి డిస్కంటిన్యూ చేస్తావా? రిజైన్ చేస్తావా? నా పేరు నిలబెడుతున్నావనుకుంటినే అని మంచమీద పడుకునే బోసి నవ్వునవ్వాడు తాత.

లేదు తాతయ్యా అష్టద్దేశం లేదు శ్రోతలు చిక్కబడుతున్నారే తప్ప పల్చబడటల లేదు. ఉపచారం పూర్తిచేసి లేచాడు పురాణం శాస్త్రుర్లు.

4

మరో ఆర్నెల్లు గడిచిపోయి, పురాణం శాస్త్రుర్ని అభిమానించేపండితులు సలహాదారులుగా తయారయారు.

జగద్గురువు శంకరభగవత్ పాదుల జీవితం పురాణంలాగా పఠించమని సజెస్ట్ చేశారు,

ఆనాడు శ్రవణం మూడున్నరకి మొదలు పెట్టబడింది. ఆనాటిపురాణం దేనిమీద చదవబడుతుందో చెప్పాడు శాస్త్రి సౌందర్యలహరిలోని ఒక శ్లోకం, శివానందలహరిలోని ఒక శ్లోకం రాగయుక్తంగా ప్రేయరుచేశాడు, శ్రీరాముని పటానికి దిగువగా పీటమీద జగద్గురువు పటం పెట్టాడు వేదాంతముద్రతో జగద్గురు, ఆకర్షవంతంగా వున్నాడు పటంలో.

జగద్గురువు సన్యసించటం, గౌడపాదులవద్ద అధ్యయనం అయిపోయింది గురువు చదివావుగాని శంకరా! దేశాటనచేయాలి దేశీయులను స్టడీచేయాలి అపుడే పరిపూర్ణజ్ఞానం కలుగుతుంది అని ఆదేశించాడు.

అప్పటికి వ్యాప్తిలోవున్న ఆరుమతాల్ని ఖండిస్తూ, అద్వైతం బోధిస్తూ శిష్యులతో పాదచారి అయ్యారు గురువు.

సర్వంఖల్విదంబ్రహ్మ అనే దాన్ని శాస్త్రీ లలితపదాల్లో విశదీకరించి, శంకరభగవత్పాదుల రజ్జు సర్పభ్రాంతి అనే అంశం యెత్తుకున్నాడు.

శ్రోతలు మౌనంగా కూచుని శ్రద్ధగా ఆలకిస్తూ తన్మయులైనారు.

## 5

జగదాంబా ఆమెభర్త జగన్నాధం చీకట్లోనడుస్తున్నారు లైట్లుపోయాయి ఇల్లు చేరాలి. వారికంటికి పెద్దపొడుగాటిదీ లావుపాటిదీ కనిపించింది. పాము అనుకుని నిలబడిపోయారు. దోవ కడ్డంగా వున్నది కదిలే కాటు వేస్తుందేమోనని స్తంభించిపోయారు. క్షణాలుగంటలు లాగా తోచాయి తమ వెనుకవైపు నుండి ముఖ్యుతిరిగివస్తున్న కారు హెడ్ లైట్సు పడగనే, అడ్డంగా వున్నది పాముగాదు తాడని గుర్తించారిద్దరూ గుండె దిటవుపడి, యిల్లు చేరారిద్దరూ.

మరునాడుదయమే, కాకులు కావుకావుమని అరుస్తున్నట్లే కాకిగోల మొదలైంది. ఒకకాకి చచ్చి కిందబడితే ఆకాశంలో వలయాకారంలో తిరుగుతూ కాకులరుస్తాయి.

వదంతి పుట్టింది పుకారులాగా మారింది,

జగదాంబా! నీకొడుకు. నీకు తెలియకుండా పెళ్లాడేశాడు అని అరిచిందో కాకమ్మ చల్లకోసం ముంతపట్టుకొచ్చింది కాకమ్మ,

వడిన్నీ హడలగొట్లకే సూరీ! వదివకసలే గుండెదడ. అన్నది మరొకాకి, ఆకాకి ఆవు పేడకోసం, గుమ్మపాలు కోసం వచ్చింది చిన్నగ్లాసు ఒకచేతిలోనూ, యడంచేతిలో చిన్న తట్టా మాకు చెప్పకుండా చెందకుండా యెలా చేసుకుంటాడు. అదేలా చెల్లుతుంది చల్లచిలుకుతున్న జగదాంబ అన్నది.

దండలు మార్చుకోటానికి నీకు చెప్పాలా? యేమని చెప్పాలి? దండలుమార్చుకో బోతున్నానని చెప్పాలి అని విరగబడినవ్వింది సూరీడు.

జగన్నాథంగారు, అనుష్ఠానాలుకానిచ్చి, స్నానంచేసి తడి అంగోస్త్రంతో లోవలి కోచ్చాడు.

బావా! నీకొడుకు సీతారాం సీతను తెచ్చి దగ్గరపెట్టు కున్నాడు వాడి మీదవచ్చే ఐవేజురాదిహమీకు రాకపోకలు బంద్ గుండెరాయి చేసుకో అనినవుతూ గంతులేసింది చివరిసుందలు వరాలు అనేకాకి కాకిలాగేవుంటుంది వరుడు కుదిరేవ్వటికి గర్వపడింది.

తండ్రి నీళ్లుకారిపోయాడు. ధైర్యం కూడగట్టుకుని అడి గాడు యెవరమ్మా యే? వరాలూ? నోటికొచ్చినట్టు కూయకు.

మరోకాకి బంతిపూలు కోసుకెళ్లాలనిపూల సజ్జతోవచ్చింది తానుచంపి నోటకరచుకొచ్చిన తొండపిల్లను కిందబడేసి చూస్తు న్నట్లున్నది మీజ్ఞాతులే. మీకూ వారికీమూడుతరాల క్రితం రాం రాం అయింది. వెలివేసుకున్నారు. బాంధ్యవ తెగింది వారే ఇంకా చెప్పనా ఒకరెక్కడుంటే అందరూ అక్కడే పోగుబడే అలవాటున్న కుటుంబంలోని అమ్మాయి అని కాకిలాగానే చూచింది మరికొన్ని కాకులొచ్చి అరిచి యెగిరిపోతే, మిగిలి వున్న కాకులూ యెగిరిపోయాయి.

భార్యాభర్తలు భయపడిపోయారు తల్లడిల్లారు దినచర్య జరిగిపోతున్నా అన్నంరుచించ లేదు ఫ్రీజ్ అయారిద్దరూ,

రాత్రిబడింది మంచంమీదవాలినా కునుకురాలేదు.

ఇంట్లోచెప్పకుండా! అని దవడలు నొక్కుకున్నారు,

పోయి పోయి నూతాత పొదలోకాలేశాడని యిదేం పనీ· అని గొణిగాడు తండ్రి.

పూరుమాటు మణిగినా వారి ఆలోచనలు పరుగెడుతూనే వున్నాయి.

జగడాంబకేమో, ఆమనిషివచ్చితన నెత్తినెక్కితన చేత చాకిరీ చేయిస్తుందనీ, దానిమాటకెదురుండదనీ, హవెలీ అంతా తన యింటికి తండాలుగా దానిబలగమంతా వస్తారనీ చెదలు పట్టినట్టు, యిల్లుగుల్ల చేస్తారనీ, భయం పట్టుకున్నది.

జగన్నాధంగారికేమో చేతి కర్రివేతిలోంచి జారికాలవలో పడిపోయినట్టూ, కుంటుతూ, యింటిబాధ్యతలన్నీ నెత్తినేసుకుని బండిలాగాలని గుండెదడ వచ్చి రక్తపోటు మొదలైంది.

ఇద్దరూ పూరూనాడూ యేకం చేసి, యాగీచెసి, ప్రజలకు పైసా ఖర్చులేకుండా గొప్ప వినోదం కలిగించారు.

బాంధవ్యం మొగ్గలోనే తుంచేయాలనే సదుద్దేశంతో పెద్ద పొజిషన్లోవున్న బంధువులకీ, వేదికలెక్కి ఉపన్యాసా లివ్వగల బంధువులకూ సంతర్పణ చేసి చివరికి బాగా తెరుచుకొశారిద్దరూ. దాంతోఆసమర్థులు అడివిముట్టించినట్టు పాతవైరాణ్ణ పైకితెచ్చి ప్రపంచసంగ్రామంలాగా, రామరావణ సంగ్రామంలాగా సెవెనియర్సు వార్లాగా పుష్కరకాలం వార్ జరుగుతుండగా, యిరువాగులవారూ ఎక్సైటింగ్గా కాలంగడిడిపారు కొత్తారకం ఆయుధాలు కొన్నారు.

## 6

పుష్కరాలొచ్చాయి, కృష్ణలో మునిగి, మతాచారం పాటించింది జగదాంబ గోదావరిలోగూడా మునకవేసి వద్దామనే ఆలోచనతో మెట్లెక్కుతుండగా పెద్దబావగారి భార్య సుగుణమ్మ పక్కగావచ్చి కలిసి పలకరించింది.

అయిపోయిందీ యుద్ధం టీటీ జరిగిందా అనవసరంగా యుద్ధఖర్చులు తగిలాయి గల్ఫ్వెళ్లీ, సింగపూర్ వెళ్ళి సంపాయించిన జీతమంతా మీఅబ్బాయి సీతారాం తండ్రిపేరే పెట్టాడెప్పటికప్పుడు ఇల్లురిపేర్లు చేయించమనీ, రెండో అంతస్తులేవదీయమనీ అద్దెకిచ్చి, రాబడి వాడు కోవచ్చనీ చెప్పాడుట తండ్రికి నలుగురు బిడ్డల తల్లి అయినా, నోరెత్తకుండా అణిచివుంచాడా సీతని అజమాయిషీ సీతారాందే చూడటానికి వెళ్తావా? అని నవ్వింది,

సుగుణమ్మ తల్లి వృద్ధు అయినా ధృఢంగా వుంటుంది కూతుర్నిలాగుతూ అన్నది రావే సుగుణా! చీకట్లో తాడుచూసి పామనుకున్నారు కాకిగోల విని భయపడిపోయారు దంపతు లిద్దరు కొడుకుశలవు మీద యింటికిరాగానే.

నీకు పెళ్లైందనీ, పెళ్లిచేసుకున్నావనీ చెప్పుకుంటున్న రేంరా సీతా! కడుపునాయకట్టుకునీ, రెక్కలు ముక్కలు చేసు కునీ నిన్ను చదివిస్తే, యిదానిర్వాకం? తండాలుగా వచ్చే వారికి వండి వార్చి వడ్డించాలా వియ్యాలవారని మర్యాదలు చెల్లించాలా? అని యెత్తిపొడిస్తే, సీతారాం, విలాసాగానవ్వుతూ, చేయి తిప్పేశాడు గాలిలో,

వూరికేనే పుకార్లు పుట్టిస్తారు యెవరెవరొచ్చారుట పెళ్లికి? యెదుటికొచ్చి సాక్ష్యమివ్వమను అన్నాడు

దండలు మార్చుకున్నారంటున్నారే? అని నిలేశారు'

అంటాను అంటారు చాలా అంటారు అవన్నీ నమ్మేయ టమే ఫోటోలు చూపమను తోకముడిచేస్తారు కాకిగోల దండలు లేవు గనక. తండాలూరావు అని ధైర్యం చెప్పి పెళ్లిపోయాను నేను నాతోడుకోడలికి అపరేషనైతే అదుకోటానికి వెళ్ళినప్పుడు సీతనూ సీతారాంనీ చూసివచ్చా మంచి మర్యాదామన్ననా తెలిసివమ్మాయినేవట్టాడు సీతారాం వీసమెత్తు అధికారమివ్వడు పరిశీలనగా చూశాగా మరిపిల్లల్ని కంటువున్నదని అప్పుడేరెండు సార్లు యెబార్షన్ చేయించాడు, జుట్టంతావూడి చిక్కిశల్యమైంది సీతారాం ద్రోహమేమీ చేయలేదు వస్తుపోతూనే అందిస్తునే వున్నాడు అని లాక్కెళ్ళింది,

మరో నాలుగుమెట్లు యెక్కేవప్పటికి తన పెద్దమేనమామ పెళ్లాం ఖర్మరాంబవచ్చి కలిసింది ఆమెసాయంరాగా గోదావరి టో గూడా మునకలేసి, నింపాదిగా యిల్లుకనుక్కని కొడుకు సీతారాంని చూడవెళ్ళింది జగదాంబ.

కొడుకు బ్రహ్మరథం పట్టాడు వంటబ్రాహ్మణ్ణి పట్టు కొచ్చాడు వాడు తలారాస్నానం చేసి, వంటచేసి, తీపికారం వండి, మడిగట్టుకోమని మడిబట్టలెదుట బెట్టివడ్డి చాడు ఇద్దరికీ మేలిమివట్టు చీరలూ రవికలగుడ్డలూ పెట్టాడు సీతారాం.

ఊరుబాగా విస్తరించి నాగరకమైంది చూసిరండి అని ఒకగైడ్ నిచ్చి కారులో వంపాడు.

సీతాపిల్లలూ దూరంగా నిలబడి దణ్ణం పెట్టి వెళ్ళిపోయారు యెవరికీవంటి మీద చిన్న మెత్తు బంగారంలేదు పిల్లలకి కత్తి రింపుజుట్టు బిన్నీ గుడ్డలు తల్లికిసాదాచీరా,

రైలు టికెట్టు కొనితెచ్చిచ్చాడు సీతారాం దోవలోఫల హారానికని, గారెలు, ఉప్మాచేయించి, యెండు ఆకుల్లోపొట్లాలు కట్టించి ప్లాస్టిక్ బుట్టలో పెట్టించియిచ్చాడు. వాటర్ బాటిల్ దువ్వట్లు వరిచి దింట్లుంచి సెండాఫ్ యిచ్చాడు.

7

పురాణం శాస్త్రుర్లు హిప్నాటిజమ్ తీసేశాడు శ్రోతలకు తెలివివచ్చి దులుపుకుంటూ లేచారు. అయిదున్నరయింది. సూర్యుడు లేతకిరణాలు వదులుతూ నవ్వుతూ చేయిఊపు తున్నాడు.

దేవుని ముందు పళ్లెంలో డబ్బులేసి రణం పెట్టారు.

ఒక పండితుడొచ్చి అన్నాడు బాగా విశదీకరించావు శాస్త్రుర్లూ శివాళపురాణం బావుంది చిత్రం చూస్తున్నట్టేవున్నది రజ్జుసర్పభ్రాంతి, పండిత పామరుల కొక్కసారే అర్థమయేట్టు చెప్పావు ఈమాటు యిదే స్టైల్లో శంకరుని మాయావాదం చెప్పాలి అలా అని నవ్వుతూ పందనోటు తీసి, రాముని పటం ముందుంచి వెళ్ళిపోయాడు. అంతా వెళ్ళిపోయారు ఒకస్టూడెంటు చూస్తు కూచున్నాడు. అన్నీ సద్ది వ్యాసపీఠం సంచీలో పెడ్తున్న శాస్త్రి యేమిటన్నట్టు కనుబొమ లెగరేసి అడిగాడు,

నాసలదేహాలు తీరుస్తారా శాస్త్రిగారూ అని లేచివచ్చాడు,

అడుగు.

రెండో పార్టీవారూ రజ్జుసర్పభ్రాంతికిలోను గాలేదు?

అయినారు అనేకవార్తలు సృష్టించి సీతను హడగొట్టారు, కాని ఆమె యేభ్రాంతికిలోనుగాలేదు తట్టుకున్నది అదంతా చెప్పితే యింకా టైమ్‌కావాలి నాకు రెండుగంటలే యిచ్చారు,

పాము వున్నది తాడూవున్నది లైటు వచ్చాక అదితాడని తెలిసిందిగదా అతాడునొదిలేశారా?

వదిలేయలేదు తమయింటికి పట్టాకెళ్ళిదణ్ణెంలాగా వాడుకోవాలని తలచారు నువేంచేస్తున్నావు?

నేనండి శాస్త్రిగారూ తత్త్వం మీదరిలెర్చ్ చేస్తున్నా
కొన్ని తత్త్వాలసలే అర్థంగావు మీరు చెపుతారా?

చూద్దాం ఒకటి చదువుదాంరా తర్వాత డిస్కోర్సున్నది
యిద్దరూ సింహద్వారం వేపు నడుస్తుండగా స్టూడెంట్ చదివాడు

గాలిపోతే కట్టె ఒరుగూ, డొంకదాకే తొండపరుగూ!

అన్నిపాటులూ భంగపాటుకె అన్నిబాట ఒల్లకటికె,

నాతోరా మాతాతగారు చెపుతారు అని తీసికెళ్లాడు
పురాణం శాస్తుర్లు,

కథా నిలయం
5242
శ్రీకాకుళం

[[•]]